
GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 93 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం14 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్



ఎలా బతికానో

# ఆశ్చర్యంగా ఉంది

- సీటు విరిగి ఎగిరిపడడంతో **బతికిపోయా**
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ

2లో

అహ్మదాబాద్,జూన్13(సమయజ్యోతి):

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అలజడి

## ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్న ఆందోళన

## స్థానిక గవర్నర్లు సైతం ట్రంప్‌పై అసంతృప్తి

వాషింగ్టన్,జూన్13(సమయజ్యోతి):

ఎన్నికలకు ముందే వలస కార్మికులను పంపివేస్తానని ట్రంప్ వాగ్దానం చేశాడు. ఆ మేరకు ఇప్పుడు లాస్ ఏంజల్స్ నగరంలో చిచ్చు పెట్టాడు. సైన్యాన్ని వెనక్కు తీసుకోవాలని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ గవిన్ న్యూసమ్ డిమాండ్ చేశాడు, ట్రంప్ చర్య రాష్ట్ర సార్వభౌమత్వాన్ని హరించటమే అన్నాడు. శాంతి భద్రతలకు విఘాతం కలగాలని వాంఛిస్తున్న ట్రంప్‌కు అలాంటి అవకాశం ఇవ్వవద్దని పౌరులను కోరాడు. నగర మేయర్ కరేన్ బాస్ కూడా గవర్నర్‌ను సమర్థిస్తూ ట్రంప్ చర్య అశాంతిని రెచ్చగొట్టినట్లు ఆమె వ్యాఖ్యానించారు.



# మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

## అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్

హైదరాబాద్,జూన్13సమయజ్యోతి:

మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు- మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. మిగతా 2లో





# కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు

## కక్షసాధింపు చర్యగా అని కవిత విమర్శలు

హైదరాబాద్,జూన్13సమయజ్యోతి:

ఫార్ములా–ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల 16న విచారణకు రావాలని అవినీతి నిరోధక శా(ఏసీబీ) మరోసారి కేటీ–ఆర్‌కు నోటీ–సులు జారీ చేసింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని గతంలో ఏసీబీ నోటీ–సులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీ–ఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీ–ఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

## హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం

## విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన

## అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు

## అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



2 లో

మొదటిపేజీ తరువాయి

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,జూన్13**

**సమయజ్యోతి:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# ఆశ్చర్యంగా ఉంది

అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది‘ అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

కులగణన చేసి దేశానికి

ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది

ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం,జూన్13సమయజ్యోతి:**

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు- రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు.



మొదటిపేజీ తరువాయి

# ట్రంప్ తీరుతో అమెరికాలో అలజడి

నగర కౌన్సిల్లోని 15 మంది సభ్యులు కూడా మిలిటరీ చర్యను ఖండించారు. వారి వైఫల్యం కారణంగానే తాను మిలిటరీని పంపినట్లు ట్రంప్ సమర్థించుకున్నాడు.అమెరికన్ కమ్యూనిటీ సర్వే ప్రకారం వలస వచ్చిన వారు ఫెడరల్ ప్రభుత్వానికి 2022లో 383 బిలియన్ డాలర్లు, రాష్ట్ర, స్థానిక సంస్థలకు 196 బిలియన్ డాలర్లు రాబడి చేకూర్చారు. నమోదు కాని కార్మికులు, ఆదాయ, సామాజిక భద్రత పన్నులే మొత్తం వంద బిలియన్ డాలర్లకు పైగా ఉన్నాయి. చిత్రం ఏమిటంటే నిరుద్యోగ, ఆరోగ్య బీమా వారికి వర్తించకపోయినా పన్ను చెల్లించారు. 2033 నాటికి మరో 5.2 శాతం వలస కార్మికులు పెరుగుతారని వారి వలన ఏడు లక్షల కోట్ల డాలర్ల మేర తోడవుతుందని, జిడిపి 8.7 లక్షల కోట్ల డాలర్లు పెరగటంతో పాటు ఫెడరల్ ప్రభుత్వానికి 1.2 లక్షల కోట్ల పన్ను ఆదాయం పెరిగి, 900 బిలియన్ డాలర్ల లోటు తగ్గుతుందని అంచనాలు వెలువడ్డాయి. అంటే తమకు ఎలాంటి హక్కులు లేకున్నా పన్నులు మాత్రం చెల్లిస్తున్నారు. వెట్టిచాకిరీ చేస్తున్నారు. అలాంటివారు అమెరికాలో భాగంగా అక్కడి ప్రజలు ఆమోదించారు. కానీ ట్రంప్ ఆలోచనలు చర్యలు వేరుగా ఉన్నాయి. విదేశీ చొరబాటుదార్లు, నేరగాళ్లు ఆక్రమించినట్లుగా ట్రంప్ ప్రచారం చేసుకుంటున్నాడు. రికార్డుల్లో నమోదు కాని వారితో సహా విదేశాల్లో జన్మించిన కార్మికులు 18.6 శాతం (2.91 కోట్ల మంది) అని 2023 కార్మిక శాఖ వివరాలు తెలిపాయి.అంతకు ముందు ఏడాది 18.1 శాతం ఉన్నారు. వీరిలో 47.6 శాతం మంది మెక్సికో, ఇతర లాటిన్ అమెరికా దేశాల నుంచి వచ్చిన వారు కాగా 25.1 శాతం ఆసియా ఖండం నుంచి ఉన్నారు. అధికారికంగా నమోదు కాని వారు 83 లక్షల మంది ఉన్నట్లు, వారిలో మెక్సికో నుంచి 30 శాతం, మధ్య, దక్షిణ అమెరికా దేశాల నుంచి 20, ఆసియా నుంచి 15 శాతం ఉన్నట్లు న్యూయార్క్ వలస అధ్యయన కేంద్రం అంచనా వేసింది. జనాభాలో వలస వచ్చిన వారు 13.8 శాతం, వీరిలో కొందరు వాణిజ్యాలను కూడా ప్రారంభించారు, వారి ద్వారా 2022 ఒక్క ఏడాదే 110 బిలియన్ డాలర్ల రాబడి వచ్చిందని లెక్కలు చెబుతున్నాయి. వీరందరినీ పంపించివేయాలంటే ఏడాదికి 500 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతాయని, రానున్న పది సంవత్సరాలలో కార్మికుల కొరత ఏర్పడుతుందని, జిడిపి 5.1 లక్షల కోట్ల డాలర్లు తగ్గుతుందని తెలుసు. వలసదారులను బహిష్కరిస్తామని ట్రంప్ వాగ్దానం చేశాడు. మిలిటరీని దించటాన్ని డెమోక్రటిక్ పార్టీకి చెందిన 22 రాష్ట్రాల గవర్నర్లు ఒక ప్రకటనలో ఖండించారు. ట్రంప్ అధికార దుర్వినియోగం, దుర్మార్గమైన, విభజించే చర్య అన్నారు. మెక్సికన్లు లాస్ ఏంజల్స్ నగరంలో నివశించటాన్ని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ సమర్ధించారు. వారు మంచి వారు, నిజాయితీ పరులు, నేరస్తులు కాదు, తమ కుటుంబాలకు తోడుగా ఉండేందుకు, మెరుగైన జీవితం కోసం వారంతట వారే వెళ్లారని ఆమె అన్నారు. నిరసనకారులు అమెరికా పతాకాలతో పాటు మెక్సికో జాతీయ జెండాలను కూడా ప్రదర్శించారు. వాటిని చూపుతూ చూడండి విదేశీయులు మన దేశాన్ని ఎలా ఆక్రమించుకున్నారో వారిని బయటికి పంపవద్దా అంటూ రెచ్చగొడుతున్నారు. తాము అమెరికాకు వలస వచ్చామని, ఇక్కడే పిల్లలను కని పౌరులమయ్యామని, తమ వారసత్వానికి చిహ్నంగా మెక్సికో పతాకాలను ప్రదర్శిస్తూ దమనకాండకు నిరసన తెలుపుతున్నట్లు- ప్రదర్శకులు సమర్ధించుకుంటున్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్నవారిని రెచ్చగొట్టేందుకు ముసుగులు ధరించిన రహస్య పోలీసులను వినియోగించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నిరసన కారులు అనుమానం వచ్చి ఎవరని ప్రశ్నిస్తే సమాధానం లేకపోగా బెదిరింపులకు దిగుతున్నారు. తమకు అడ్డుపడితే గవర్నర్, నగర మేయర్లనూ అరెస్టు చేస్తామని ట్రంప్ యంత్రాంగం బెదిరించింది. ఈ దమనకాండకు నిరసనగా అనేక నగరాల్లో ప్రదర్శనలు జరపాలని పిలుపు నిచ్చారు. అనేక మంది స్థానిక అమెరికన్లు వలస వచ్చిన వారు తమ సోదరులే అంటూ మద్దతు తెలుపుతున్నారు. ఒకవైపు ప్రతికూల పన్నులతో ప్రపంచ దేశాల మీద దాడికి దిగిన ట్రంప్ దేశీయంగా వలసలు వచ్చారనే పేరుతో మిలిటరీ దాడులకు దిగాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో ముదురుతున్న సమస్యలకు ప్రతిరూపాలే ఈ దాడులని చెప్పుకోవాలి. ట్రంప్ విధానాలతో ఇప్పుడు అమెరికా ఆర్థికంగా చితికిపోవడం ఖాయమని అంటున్నారు. సుంకాలతో ప్రపంచ దేశాలను రెచ్చగొడుతున్నారు. వలసల పేరుతో దేశంలో అలజడి సృష్టిస్తున్నారు. దీంతో ఓట్లు వేసి గెలిపించిన వారే విమర్శలకు దిగుతున్నారు.

# మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

మొదటిపేజీ తరువాయి

మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు- ముఖ్యమైనదని కేటీ-ఆర్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.’ అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

# భూ సేకరణలో మరింత వేగం పెంచాలి

ప్రాజెక్టుల భూ సేకరణపై

కలెక్టర్ సమీక్ష,

సాగునీటి ప్రాజెక్టుల కోసం నిర్దిష్ట

ప్రణాళికతో భూసేకరణ,

ప్రతివారం పురోగతి సమీక్షలో జిల్లా

కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు,

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్

సంతోష్,

**నాగర్ కర్నూల్, జూన్ 13,సమయజ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న కేఎస్ఐ, పాలమూరు- రంగారెడ్డి, మార్కండేయ, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు తదితర నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూ సేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ, నీటిపారుదల అధికారులతో భూ సేకరణ పురోగతి పనులపై ప్రతివారం నిర్వహించే సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ....... జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసేందుకు ఈ భూసేకరణ కీలకమని తెలిపినారు. జిల్లాలో వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత వేగవంతంగా భూ సేకరణ పనులు కొనసాగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత వారం జిల్లా కలెక్టర్ నిర్దేశించిన మేరకు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను ప్రాజెక్టుల వారీగా అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల పురోగతిని గమనిస్తూ, ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎటువంటి ఆటంకం లేకుండా సాగేందుకు భూ సేకరణ కీలకమైన దశగా ఉన్న నేపథ్యంలో, అధికారులు వేగవంతంగా పని చేయాలని



సూచించారు. భూమి కొలతలు, పరిహారం పంపిణీ, భూస్వాముల సమ్మతి వంటి ప్రక్రియలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వచ్చేవారం సమీక్ష నాటికి మరింత పురోగతి సాధించాలనే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో, బాధ్యతతో, సమయపాలనతో పని చేయాలన్నారు. ప్రతి ప్రాజెక్టులో నిశ్చితమైన పురోగతిని సాధించేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, రెవిన్యూ, వివిధ ప్రాజెక్టుల నీటిపారుదల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

నం NW/148/WIII/ టెండర్ నోటీసు/ 2025-26. తేదీ: 12.06.2025
PUB/0708

ఇప్పటికే www.ireps.gov.in వద్ద అప్ లోడ్ చేయబడిన టెండర్ వివరాలు.

S.No .: 01, టెండర్ నెం.: T-202526-2-016 అథారిటీ: కో-ఆర్డ్ పని యొక్క వివరణ: ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రోడ్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం మరియు రవాణా చేయడం, రైల్వే OH ట్యాంకుల్లోకి పంప్ చేయడం సహా అడెన్ /నెడ్ మరియు అడెన్/ఎకె విభాగంలో ఒక సంవత్సరం పాటు. టెండర్ విలువ: 6865063.91 ఎర్నెస్ట్ డబ్బు: 137300.00 పూర్తి కాలం .ట్వెల్వ్ నెలలు టెండర్ ఫారమ్ ఖర్చు: 0

SL NO .: 01 టెండర్ నెం.: T-202526-2-016 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ వర్క్స్/జోనల్ వర్క్స్ మినహా).

పై టెండర్ 04.07.2025 న 15.00 గంటలకు మూసివేయబడుతుంది.

సీనియర్ డెన్/ కో-ఆర్డ్/ నాండెడ్

టెండర్ నోటీసు
PUB/0709

భారత అధ్యక్షుడు, సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్/ నాండెడ్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే తరపున , నాండెడ్ 04.07.2025 15.00 గంటల వరకు ఇ-టెండరింగ్ ద్వారా ఈ క్రింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానించాడు.

S.No .: 01 టెండర్ నెం.: N-SG-36-2025-26-A-09 తేదీ: 11.06.2025, పని పేరు: నాండెడ్ డివిజన్‌లో 25 మెరుపు పీడిత స్టేషన్లలో క్లాస్ ఎ మరియు ఉప్పెన రక్షణ పరికరాల సదుపాయం సుమారు విలువ: 2,22,40,462/- బిడ్ సెక్యూరిటీ డిపాజిట్: 2,61, 200/- పూర్తయిన కాలం: 06 నెలలు. టెండర్ రూపం ఖర్చు: నిల్

పై టెండర్ 04.07.2025 న 15.00 గంటలకు మూసివేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్/నాండెడ్

A0867

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి

# వృద్ధులు ఇబ్బందులకు గురైతే

## న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం ను పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని ఇందిరా పార్క్ ఆవరణలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైస్వాల్ న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రజలకు అవగాహన కల్పించారు. కుటుంబంలోని పెద్దలను గౌరవించాలని, వారికి ఏ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. వృద్ధులు ఏదైనా ఇబ్బందులకు గురైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థలో సంప్రదించగలరని కోరారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, వేణు, పార్క్ నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.



# యాపాలగూడ లో డ్రై డే కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

అంకొలి డా. సర్ఫరాజ్ గారి ఆదేశాల తో ఈరోజు యాపాలగూడ లోని సబ్ సెంటర్ నందు గర్భిణీల రికార్డు మరియు టీబి రికార్డు చూడడం జరిగింది.అలాగే ఈరోజు డ్రై డే కావున డా. కృష్ణవేణి ఆధ్వర్యంలో ఏరియా సూపర్ వైజార్ బొమ్మెత సుభాష్, ఆరోగ్య కార్యకర్త గుండం శ్రీదేవి, ఆశా, గ్రామపంచాయతీ సెక్రెటరీ నాసీమ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చలించడం జరిగింది. వర్ష కాలములో వచ్చే వ్యాధులగూర్చి ప్రజలకు తెలిజేయడం జరిగింది



# పేదింటి కల నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సమయజ్యోతి న్యూస్ కమలాపూర్.**

హనుమకొండ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో మొట్టమొదటిగా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్, నరెడ్ల లక్ష్మి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనగాని శివకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటి కల నిజం చేసిందని, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ సంతోష్ గౌడ్, ఉపసర్పంచ్ దబ్బేట అశోక్, నరెడ్ల లక్ష్మి , సీతారాంరెడ్డి, జనగాని చంద్రశేఖర్, జనగాని కరుణాకర్ ,తోకల విజయేందర్ రెడ్డి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



# 16 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు 16 మంది బాధితులకు సుమారు నాలుగున్నర లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటి మంజూరు కోసం చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, మైనారిటీ అధ్యక్షులు జావీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్, మండల యూత్ అధ్యక్షులు అరవింద్, ఉపాధ్యక్షులు విక్కీ, యూనిస్, శ్రీనివాస్, సతీష్, వినేష్, నిజ్జు, సంతోష్, తేజ, నవీన్, సాయన్న, సయ్యద్ రియాజ్ అలీ, నగేష్ పాల్గొన్నారు.



# విద్యార్థులు చదవాలి ఎదగాలి

## వ్యసనాలకు దూరంగా ఉండాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

వజ్రకాన్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం హెచ్ఎం లింగన్న, కాంగ్రెస్ నాయకులు చొప్పరి వినోద్, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. వినోద్ మాట్లాడుతూ భవిష్యత్తు మీ చేతిలో ఉంది. మీరు చక్కగా చదువుకొని మన గ్రామానికి జిల్లాకే కాకుండా రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ రోజుల్లో చాలామంది మత్తపదార్థాలకు బానిసై స్కూల్స్ కి వెళ్లలేకపోతున్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడి చెడిపోతున్నారని, మిమ్ములను నమ్ముకుని మీ తల్లిదండ్రులు ఉన్నారు వాళ్లకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మైనార్టీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేట్ నట్ట తిరుపతి, నాయకులు ఆకాష్, మాడవేరి శంకర్, ఉపాధ్యాయులు



# ద్యానం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది

## సోనాల వైద్యాధికారి నవీన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ జూన్ 13 బజార్ హత్నూర్ బోథ్**

అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ది వేడుకలలో భాగంగా 16 రోజు సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత ఆసుపత్రి సిబ్బంది కి మరియు గ్రామ ప్రజలకి ప్రాణాయామం, ధ్యానం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమములో సోనాల వైద్యాధికారి నవీన్ రెడ్డి ద్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది అని అలాగే ఆత్మ న్యూనత ప్రభావానికి లోను కాకుండా ఉంటుంది అలాగే కోపం ,నిద్రలేమి తగ్గించుకోవచ్చు అని అన్నారు.విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గడమే కాకుండా ఇతర అలవాట్ల నుండి దూరం చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోనాల ఆసుపత్రి సూపర్వైజర్ కవిత,సంధ్య , ఫార్మసీ ఆఫీసర్ మనోహర్,నర్సింగ్ ఆఫీసర్ చంద్రబాగ,జమున , లక్ష్మణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...




# వాకిటి శ్రీహరిని సన్మానించిన డిసీసీ అధ్యక్షులు

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ లో శుక్రవారం నూతన మంత్రి వాకిటి శ్రీహరిని కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# మితిమీరిన ట్రంపరితతనం !

ట్రంప్ కాలుమోపి అప్పుడే ఆరునెలలు కావస్తోంది. ఈ ఆరు నెల్లలో అమెరికా పతననానికి పునాదులు వేశాడనే చెప్పాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో చేస్తున్న చేష్టలు వెగటు పుట్టిస్తున్నాయి. ఎంతగా అంటే అమెరికన్‌లే ట్రంప్‌ను ఏకి పడేస్తున్నారు. అధ్యక్షుడి చర్యలను ఈసడించుకుంటున్నారు. చివరకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇలా లాస్‌ఎంజిల్స్‌లో ఆందోళనలు పరాకాష్టకు చేరిన నిరసనలుగా చూడాలి. వారిపై మిటిటరీని ప్రయోగించడం, విదేశీ హస్తం ఉందని చెప్పడం, ట్రంప్ చేతగాని పాలనకు నిదర్శనంగా చూడాలి. అమెరికాలో ఎప్పటినుంచో వలసవ చ్చి అకడే కూలీనాలీ చేసుకుంటున్న వారిపై దాష్టీకం ప్రదర్శించడం ట్రంప్‌కే చెల్లింది. నిజానికి వారు లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇతర దేశాల ప్రజలు చెమటోడ్చి అమెరికా ఆర్థికవ్యవస్థను నిలబెడుతున్నారు. ఇది ట్రంప్ గమనించక పోవడం దౌర్భాగ్యం. ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెడుతూ పోతున్నాడు. తనకు తోచిన నిర్ణయాన్ని ప్రకటి స్తున్నాడు. ఇతర దేశస్తులను పురుగుల్లాగా చూస్తున్నాడు.. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని దింపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించడం అవివేక చర్య తప్ప మరోటి కాదు. ఆ రాష్ట్ర గవర్నరే దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటి కీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. కాకపోతే ఈ విషయంలో ట్రంప్ ముందున్నాడు. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు దిగారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ తీరుతో ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. నిజానికి చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధం గా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరిం చింది. అయితే వీరంతా చెమటోడ్చడం వల్లనే అక్కడి ప్రగతిరథచక్రాలు కదులుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారు కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇలాంటి వారివల్ల లాభాలు పొందుతున్న వారు మాత్రంకిమ్మనడం లేదు. వీరు వెళ్లిపోతే ఆయా పనులు చేసేందుకు అమెరికాలో ఒక్కరంటే ఒక్కరుకూడా మిగలరు. కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డాలస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019–21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు.వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు. తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు. లా÷– ఏంజిల్స్ భగ్గుమనడానికి కారణం కూడా ఇదే. ఎప్పుడో ఏళ్ల క్రితం వచ్చి అమెరికానే తమదేశంగా స్థిరపడిపోయిన వారిపై దాడి చేయడం దారుణం కాక మరోటి కాదు. వారు లేకుంటే ఏ పనీ నడవదని ట్రంప్‌కు కూడా తెలుసు. అయితే మూర్ఖుల నిర్ణయాలకు ప్రజలు బలి కావాల్సి ఉంటుంద్న నిజానన్ని ట్రంప్ రుజువు చేస్తున్నారు.

# దానాలలో కెల్లా రక్త దానం మిన్న




' రక్తదానం ప్రాణదానం తో సమానం. అత్యవసర సమయాలలో శస్త్రచికిత్స సమయంలో రక్తం అవసరం ఉంటుంది. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక చనిపోయిన వారు అధిక సంఖ్యలో ఉంటున్నారు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన ప్రపంచ రక్త దాతల దినోత్సవంగా జరుపుకుంటారు. రక్త వర్గాలను కార్ల ల్యాండ్ స్టీనర్ కనుగొన్నారు 1975 సంవస్సరము లో స్వరూప కృష్ణన్,డా.జె.జి.జొలిల చొరవతో ఈ రక్త దాన దినోత్సవం ప్రారంభం అయినది. రక్త దానం చేయాలని ప్రోత్సహిస్తూ రక్త దానం ఆవశ్యకతను తెలియ పరచడం రక్తదాన దినోత్సవం ప్రాముఖ్యత గా చెప్పవచ్చు.నేటికీ గ్రామీణ ప్రాంతాలలో రక్తదానంపై ప్రజలకు యువతకు అవగాహన లేదు. రక్త దానం చేస్తే నీరసించి పోతామని, బలహీనపడి పోతామని అపోహ ప్రజల్లో బలంగా ఉంది. వివిధ న వ చ్ఛ ం ద

సమయజ్యోతి ప్రత్యేకం

సంస్థలు, రెడ్క్రాస్ లాంటివి గ్రామాల్లో ,పట్టణాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తంని సేకరిస్తున్నారు. ముఖ్యంగా యువత మాత్రం రక్తదానం అంటేనే రెండు అడుగులు వెనక్కి వేస్తున్నారు. ఒకవేళ స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల నుండి ప్రోత్సాహం లేకపోవడంచే రక్తదానం చేయడానికి అనేకమంది వెనుకంజ వేస్తున్న సంఘటనలు కోకొల్లలు.. రక్త దానము ఎవరు చేయవచ్చుబీ ప్రతి ఆరోగ్యవంతుడి లో సుమారు 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న ఎవరైనా రక్తదానం చేయడానికి అర్హులు. ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఓమారు అనగా సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చు. 45 కిలోల బరువు పైన ఉన్న వారు మాత్రమే రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుంది. సాధారణంగా ఒక వ్యక్తి నుండి రక్తదాత 350 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తదానం చేసే వ్యక్తిని వైద్యుల సంరక్షణలో కొన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. హైపటైటిస్ బి, హెచ్ ఐ వి ,రక్తహీనత ,బలహీనత, షుగర్ ,దీర్ఘకాలిక వ్యాధులతో, బాధపడేవారు రక్తదానం చేయడానికి అనర్హులు. ఒకవేళ తెలియక చేసి రక్తం ఉపయోగపడదు. రక్తదానం చేసిన వారికి పూర్తిస్థాయిలో రక్తం 21 రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతుంది. రక్తంలో మొత్తం ఎనిమిది గ్రూపులు ఉన్నాయి 4 నెగటివ్ గ్రూపులు నాలుగు పాజిటివ్ గ్రూపులు రక్తదానం చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 184 ద్వారా ఆ రోజు స్పెషల్ క్యాజువల్ మంజూరు చేయబడుతుంది. ప్రపంచంలో అధిక మొత్తంలో ఓ పాజిటివ్ వారే అధికంగా ఉన్నారు. ఒక యూనిట్ సుమారు 500 మిల్లీ లీటర్లు రక్తంలో మూడు నిండు ప్రాణాలు కాపాడవచ్చు. రక్త దానం చేసే వారు మిగతా వారికన్నా చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉంటారు. రక్త గ్రూపులు దేశవ్యాప్తంగా వాని శాతం ఓ పాజిటివ్ 46% ,ఏ పాజిటివ్ 37 శాతం, బి నెగిటివ్ 8 శాతం, యే నెగిటివ్ 4 శాతం, నెగిటివ్ 2%, ఏ బి నెగిటివ్ ఒక శాతం.ఒక శాతం ఏ బి పాజిటివ్. ఒక శాతం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రెడ్ క్రాస్ అనే అంతర్జాతీయ సంస్థ, మరియు ఆయా జిల్లాల ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న రక్తనిధి కేంద్రాలు అధిక సంఖ్యలో రక్తాన్ని సేకరిస్తున్నాయి. ప్రతి ఏటా వందలాది రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వేల యూనిట్ల రక్తం సేకరిస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలలో రక్తదాన కేంద్రాలు ఉన్నాయి. అనేక మంది తమ జన్మదినాలు ,పెళ్లి రోజును పురస్కరించుకొని కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ తమ మిత్రులు, బంధువులు, సన్నిహితుల ద్వారా రక్తాన్ని సేకరిచాటుకున్నారు.బ్లడ్ బ్యాంకు కులకు అందజేస్తూ తమ దాతృత్వంతో,ఉదారతను చాటుతున్నారు. ప్రైవేటు బ్లడ్ బ్యాంకులలో కల్తీ రక్తమును విక్రయిస్తున్నట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి.రెడ్ క్రాస్,ప్రభుత్వ రక్త నిధి కేంద్రాలలో నామమాత్రపు డబ్బులతో రక్తమును విక్రయిస్తున్నారు. సమాజంలో ఇప్పటివరకు రక్త దానం చేయని వారు అధిక సంఖ్యలో ఉన్నారు. రక్తదానం చేయడం అంటే ఓ మనిషిని బ్రతికించేధి. రక్తంఎవరికో ఒకరికిఉపయోగపడుతుంది.రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కొరవడింది .ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థలు కరపత్రాలు, గోడ పత్రికలు, సదస్సుల ద్వారా గ్రామ ప్రజలు యువతలో, మహిళా సంఘాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. రక్త దానము మించిన దానం లేదు అనే నినాదాన్ని విశ్వవ్యాప్తం చేయాలి. అధిక సార్లు రక్తదానం చేసిన వారికి విద్య ,ఉద్యోగాలలో ప్రమోషన్లలో సముచిత స్థానం కల్పించాలి .రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి..ఆయా గ్రామాల,పట్టణాల యువత,స్వచ్ఛంధ సంస్థలు,దేశ వ్యాప్తంగా లక్షలాది రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్తంని ప్లాస్మా దానం చేసిన వారు వున్నారు.మనం కూడా రక్త దానం యొక్క ప్రయోజనాలు, ఆవశ్యకత ని ప్రతి ఒక్కరికి వివరించుధాం.రక్త దానం చేయడాకిని ముందుకు వద్దాం. రక్త దాతలను ప్రభుత్వం గుర్తించాలి. కామిడి సతీష్ రెడ్డి, జడలపేట,జయశంకర్ భూపాలపల్లి జిల్లా జూన్ 14 తేదీ ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా 71 సార్లు రక్త దానం చేసిన రక్తదాత,ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీత. 9848445134.

# ప్రైవేట్ స్కూళ్లలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రైవేట్,ఎయిడెడ్ స్కూళ్లలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఉత్తర్వుల కాపీని శుక్రవారం టీయూడబ్ల్యూజే యూనియన్ కు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.2025 – 26 విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్,ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (హెచ్ –143) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బేత రమేష్,ప్రధాన కార్యదర్శి ఎల్ రాజు కోరారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల నుండి 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ కల్పిస్తున్నామని,ఈ ఏడాది కూడా జిల్లా కలెక్టర్ కు చేసిన ప్రాతినిధ్యం మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.అదిలాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్లకు సర్క్యులర్ ఉత్తలు జారీ చేయడమే గాక ఫీజు రాయితీ అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కోరారు.ఈ సందర్భంగా ఉత్తర్వుల కాపీని జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శానం ప్రవీణ్,మడుపు సంతోష్,తేజ,మిట్టపల్లి మధు,సుభాష్,రత్నాకర్,విజయ్ రెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# విమాన ప్రమాదంపై ఆత్రం సుగుణక్క దిగ్భ్రాంతి

**జన్నారం 13 జూన్ సమయజ్యోతి**

అహ్మదాబాద్ గురువారం జరిగిన ఇండియా విమాన ప్రమాదంపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ హృదయ విదారక ఘటన మాటల కందని విషాదమని సుగుణక్క సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, వైద్య విద్యార్థులు మృతిపై తీవ్ర సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గుజరాత్,కేంద్ర ప్రభుత్వాలను ఆమె కోరారు.



## సామూహిక అక్షరాభ్యాసం చిన్నారులను ఆశీర్వదించిన - ఎంపీ, ఎమ్మెల్యేలు

**సమయజ్యోతి న్యూస్ జూన్ 13 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో గల శ్రీ నాగోబా వెంకటేశ్వర ఆలయ సముదాయం వద్ద సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ తరపున మాడగుడ, పార్డి, పాట్నాపూర్ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్. ఈ సందర్భంగా అనిల్ జాధవ్ మాట్లాడుతూ అక్షరాబ్యాసంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పిల్లల చదువు ప్రారంభానికి ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పిల్లలు మంచి చదువు చదివి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గ్రామ గ్రామా విస్తృతస్థాయి కాంగ్రెస్ సమావేశాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం జలాల్పూర్, ఇత్వార్పేట్, కిసాన్ నగర్ సహా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. బాల్కొండ మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అన్నారు. సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారుల వివరాలు సేకరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్, బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాట్ల ప్రవీణ, యూత్ అధ్యక్షులు తౌటు అరవింద్, బీసీ సెల్ అధ్యక్షులు గంగమల్లు, ఆయా గ్రామాల నాయకులు మోహన్ రెడ్డి, కిషన్ గౌడ్, సంజీవ్ రెడ్డి, రంజిత్, పాత్కాల సంతోష్, సందీప్ విక్రం, అజీమ్, గంగాధర్, కపిల్, చాట్ల నరేష్, అక్బర్ పాల్గొన్నారు...



## ప్రభుత్వ బడిలోనే పిల్లలను చదివించండి -కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలని కార్పొరేటర్ పుష్పానగేష్ అన్నారు రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ మండల్ ప్రజా పరిషత్ పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరభ్యాస కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో శిక్షణ పొందిన అర్హత గల ఉపాధ్యాయులు బోదిస్తారని అన్నారు పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో రూపు దిద్దుకుంటుందని డాక్టర్ అయిన ఇంజనీర్ అయిన దేశ ప్రధానమంత్రి అయిన మొదట ఉపాధ్యాయుడి వద్దే విద్య నేర్చుకోవలసినదేనని అన్నారు తల్లితండ్రులు క్రమం తప్పకుండ తమ పిల్లలను బడికి పంపించాలని అన్నారు ప్రభుత్వం పాఠశాలల్లో మంచి సౌకర్యాలను కల్పిస్తున్నదని అన్నారు వారితో హెడ్ మాస్టర్ విజయలక్ష్మి మాజీ హెచ్ఎం ప్రతాప్ రెడ్డి వాసుదేవ్ స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు



## ధన్నూర్ బి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం

**సమయజ్యోతి న్యూస్ జూన్ 13**

**బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండలం లోని ధన్నూర్ బి గ్రామం లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఒకటవ తరగతి లో ప్రవేశం పొందిన 26 విద్యార్థులకు వేదపండితులు మంత్రోత్సవాలతో అక్షరాభ్యాసం చేయించామన్నారు. ఆర్థిక స్థోమత లేని తల్లి దండ్రుల పిల్లలే ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటున్నారని,వారి పిల్లలను బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రమునకు వెల్లి అక్షరాభ్యాసం చేయించే స్థోమత లేకపోవడంతో మా పాఠశాలలోనే అక్షరాభ్యాసంచేయించామన్నారు.గ్రామంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి మహ్మద్



హుస్సేన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డే, ఉపాధ్యాయ సిబ్బంది రాథోడ్ సవిత, స్వప్న,మాడ ప్రశాంత్ కుమార్,బోనగిరి సారిక,వి.డి.సి అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,మాజి అధ్యక్షులు ఇంద్రారెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో పూజలు.. అన్నదానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము మోహినికుంట గ్రామంలో శుక్రవారం శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో విశేష పూజలతో పాటు ఆలయ ప్రతినిధి రుద్రోజు శివకుమార్ లతా దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారూ వరుసగా ఇప్పటికీ ఆరు శుక్రవారాలు అన్నదానం జరిపారు. ఇక పై ప్రతి శుక్రవారం అన్నదానం కొనసాగించనున్నట్లుగా తెలిపారు.



## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.



# స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కె. దయాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.**



స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకుడ ఆశయాల కొనసాగిద్దామని అన్నారు. శుక్రవారం ఆయన రెండో వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో అయన చిత్రపటానికి పూలమాలు వేసి ఇవాళ అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె. దయాకర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అనేకమంది రాజకీయ నాయకులను తయారుచేసిన మహానుభావుడుగా పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి అభిమానులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ కట్టెల మండి రాములు, మేడపల్లి బాలకృష్ణారెడ్డి, జూరాల తిరుపతయ్య గౌడ్, ఎస్.టి.డి శ్రీనివాసులు, గాలి పంపు శ్రీనివాసులు, రామలక్ష్మారెడ్డి, దేవరపల్లి కురుమన్న, జూరాల రవి, బాల కిస్ట పురం వెంకటేష్, చాకలి సత్యనారాయణ, ఖానాపురం లచ్చన్న గౌడ్, కొండాపురం కురుమూర్తి, విశ్వం, రవి, మేస్త్రి వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన కరెంట్ పోల్స్ గురించి విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ జె ఆర్ చవాన్ కలిసిన

## - సామ రూపేష్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లాలోనిబేల మండలంలో మొన్న నాలుగు రోజుల క్రితం వచ్చిన బారి ఈదురు గాలులతో కరెంట్ పోల్స్ సుమరు 80 వరకు నేలకొరిగాయి.దీంతో అనేక గ్రామాలకు కరెంట్ సౌక్యారం లేకుండా పోయిందని దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ జే ఆర్ చవాన్ ని ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి కలిసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.దీంతో ప్రజలు ఆయా గ్రామాలలో అందకారంలోనే ఉంటున్నారని ఆయనకు తెలియజేశారు.ఇంకా రానున్న రోజుల్లోను వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున,విరిగిన పోల్స్ స్థానంలో కొత్తవాటిని మంజూరు చేసి,విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రస్తుతం పోల్స్ లేక స్థానికంగా ఉన్న చెట్లకు కరెంట్ వైర్ లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాలి చేస్తున్నారని,ఇది ఎంతో ప్రమాదకరం అని ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా



ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారికి విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన ఆయన బేల మండల ఏ.ఈ తో ఫోన్లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.చీఫ్ ఇంజనీర్ ను కలిసిన వారిలో మేకల జితేందర్,మంచికంటి నవనీత్,కిరణ్ తదితరులు ఉన్నారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి- కలెక్టర్ సందీప్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 50 జతల కోడెలను 100 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా మొత్తం 375 జతలు..750 జీవాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక



శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, డిపిఆర్ఓ వంగరి శ్రీధర్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి 2వ వర్ధంతి

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

దివంగత నేత మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి రెండవ వర్ధంతిని శుక్రవారం మండలంలోని గుడెబల్లూర్ గ్రామం టై రోడ్డు లో ఆయన వీర అభిమానులు నాయకులు ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ లింగప్ప, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,ఉప సర్పంచ్ సద్దాం,రాకేష్, గుండప్ప,శివరాజప్ప గౌడ్ ఆంజనేయులు, హనుమంతు సార్,శంకర్,మహదేవ్,భీము, మాదే స్వామి, గిర్ని శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.




# రైతు భరోసా పథకం సమాచారం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



వానాకాలము 2025 లో వ్యవసాయ పెట్టుబడి(రైతు భరోసా) సొమ్మును విడతల వారిగా బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయుటకు వ్యవసాయ శాఖ-తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, గడిచిన పంట కాలాల్లో రైతు భరోసా సొమ్ము జమకాబడిన రైతులకి తిరిగి అదే బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమచేయడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఏవో చెల్పురి దుర్గారాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఖాతా పని చేయని రైతులు / బ్యాంక్ ఖాతా మార్పిడి చేయలనుకునే రైతులు వెంటనే నూతన బ్యాంక్ ఖాతాతో ఏఈఓని సంప్రదించగలరు. పాత పట్టదారులు భూమి కొన్నను అమ్మినను వారు తిరిగి దరఖాస్తు చేయనవసరంలేదు. 05.06.2025 వ తేది లోపు పట్టాదారు పాసుబుక్ పొందిన రైతులకు రైతు భరోసా వర్తిస్తుంది. నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు వారి బ్యాంక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, నూతన పట్టా పాస్ బుక్ జిరాక్స్, దరఖాస్తు ఫారం తో 20.06.2025 వ తేదిలోపు నేరుగా ఏఈఓకు దరఖాస్తు చేసుకోవాలి.

# ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశాలు షురూ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రము అత్తరు గల్లి ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ప్రవేశాలు ప్రారంభించినట్టుగా హెచ్ఎం రుక్కయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వము విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన విద్య బోధన, మధ్యాహ్న భోజనము ఏకరూప దుస్తులు ప్రతినెలా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నదని ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.




# తుమ్మలకు కేకే మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రిగా నియమితులైన తుమ్మల నాగేశ్వరరావుకు శుక్రవారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, వాట్సాప్ వేదికగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అరుదు

## - టేకాఫ్ కాగానే ప్రమాదానికి అదే కారణం

## -బ్లాక్‌బాక్స్ ఆధారంగా ప్రమాద కారణాల విశ్లేషణ

**అహ్మదాబాద్,జూన్13(సమయజ్యోతి):**

గుజరాత్ రాష్ట్రంఅహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి 241 మంది ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని దిగ్భ్రమలో ముంచింది. ఎందుకిలా జరిగిందన్న విశ్లేషణలు మొదలయ్యాయి. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అన్నది అరుదైన విషయంగా పలువురు నిపుణులు భావిస్తున్నారు. అదికూడా టేకాఫ్ అయిన నిముషాల్లోనే జరగడం వంది అరుదని చెబుతున్నారు. ఇంజన్‌లో సాంకేతిక సమస్య వల్లే అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం వల్ల ప్రమాదం జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు.ఒక ఇంజన్‌లో సాంకేతికంగా లోపం వస్తే మరో ఇంజిన్‌తో విమానం నడుస్తుంది. కానీ గురువారం జరిగిన అహ్మదాబాద్ ప్రమాద సంఘటనలో రెండు ఇంజన్లు ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని అంటున్నారు. ఇదో అరుదైన ఘటనగా వారు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాలు తక్కువని భావిస్తున్నారు.రెండు ఇంజన్లకు ఇంధనం అందకపోవడం వల్ల ఒక్కసారిగా కుప్పకూలి పోయి ఉంటుందని అన్నారు. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానానికి సిగ్నల్ వ్యవస్థ కట్ అయిందని... ఇంధనం కూడా అందలేదని అందుకే విమానం కూలిందని అన్నారు. విమాన ప్రమాదాలను మూడు రకాలుగా చూస్తారు. పక్షులు ఢీ కొట్టినా , వాతావరణం ప్రతికూలంగా ఉన్నా, టెక్నికల్ ఎర్రర్ వచ్చినా ప్రమాదాలు జరుగు తుంటాయి. దేశంలో ఇప్పటి వరకు రెండు ఇంజన్లు ఫెయిల్ అయ్యి ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి. బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేస్తే కెప్టెన్, పైలెట్ ఏం అలర్ట్ ఇచ్చారో తెలుస్తుంది. కెప్టెన్ మే డే అని అలర్ట్ అయితే ఏటీసీకి అందజేసినట్లు తెలుస్తోంది. రెండు ఇంజన్లు ఫెయిల్ అయినప్పుడు ఏటీసీ కూడా ఏమీ చేయలేదు . ఏటీసీ కేవలం సిగ్నల్ వ్యవస్థతో పాటు అబ్జర్వేషన్‌ను మాత్రమే చేయగలదని చెప్పుకొచ్చారు. 787 డ్రీం లైనర్ విమానం అత్యంత పటిష్టమైనదన్నారు. టెక్నికల్ సమస్యలు తక్కువగా వస్తాయన్నారు. గత 11 ఏళ్లుగా ఈ విమానం సేవలు అందిస్తోంది. కానీ తాజాగా జరిగిన ప్రమాదంలో మాత్రం 787 డ్రీమ్ లైనర్ కూడా ఫెయిల్ అయింది. నిజానికి విమానం బయలుదేరడానికి ముందు టెక్నికల్ సిబ్బంది తనిఖీలు చేస్తారు. వారు ఎలాంటి ఎర్రర్‌ను గుర్తించకపోవడం అన్నది అనుమానాలకు తావిస్తోంది. అందుకే అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై బ్లాక్ బాక్స్ డీకోడ్ చేస్తే అసలు విషయం తెలుస్తుందని నిపుణులు అంటున్నారు. బ్లాక్ బాక్స్‌లో కేవలం పైలెట్, కో పైలెట్ మాత్రమే వాయిస్ రికార్డు అవుతాయి తప్ప.. ప్రయాణికుల వాయిస్‌లు రికార్డ్ కావు. పైలెట్, కో పైలెట్ ప్రయాణికులకు ఏదైనా అలర్ట్ చేసినా, సూచనలు చేసినా అవి రికార్డు అయ్యే ఛాన్స్ ఉంటుది. బ్లాక్ బాక్స్ అనేది మంటల్లో కాలిపోకుండా ఉండే విధంగా దాన్ని రూపొందిస్తారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలు చూస్తే టేక్ ఆఫ్ అయ్యే సమయంలో మాత్రమే ఎక్కువగా టెక్నికల్ సమస్యలు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు టెక్నికల్ సమస్యల ఆధారంగానే ప్రమాద ఘటనపై విచారణ సాగుతోంది. ఇకపోతే ఇందులో విద్రోహానికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయా లేవా అన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తారు.



# చింత జీవితాన్ని దహిస్తుంది ! (ఆధ్యాత్మికం )

**తిరుమల,జూన్13(సమయజ్యోతి):**

చిత..చింతలో కేవలం సున్నా మాత్రమే తేడా. కానీ చితి మనిషిని దహనం చేస్తే..చింత జీవితాన్ని దహించేస్తుంది. అందువల్ల చింత కలిగివుంటే అది జీవితాన్ని నిలువెల్లా దహిస్తూనే ఉంటుంది. అందుకే ఏ కార్యమైనా సులువుగా పూర్తి కాదు. కార్యాన్ని పూర్తి చేసేందుకు సంకల్పంతో పాటుఓపికా, లక్ష్యం కూడా అవసరం. పని కాకున్నా చింతించకుండా దానిని సాధించేందుకు దృష్టి పెట్టాలి. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలుపరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలను కొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించు కొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచి పోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల కార్యం ఏదైనా వెంటనేచేసే అలవాటు చేసుకోవాలి. వాయిదా పద్ధతి సరికాదు. చింతించం కూడా అంతమంచిదీ కాదు.

# 16న విచారణకు రండి

## కెటిఆర్‌కు మరోమారు

## ఎసిబి నోటీసులు

**హైదరాబాద్,జూన్13(సమయజ్యోతి):**

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# బిఆర్‌ఎస్ చేసిన తప్పులను మీరే చేయకండి

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కూనంనేని సలహా

**సిద్దిపేట,జూన్13(సమయజ్యోతి):**

మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు.బీఆర్‌ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు.సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆర్థికంగా జర్మనీని దాటినట్లు- చెబుతూ కేంద్రం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతోందని ధ్వజమెత్తారు. అనేక మంది చాలీచాలని జీతాలతో అర్ధాకలితో చాలామంది ఉన్నారని చెప్పారు. విద్య, వైద్యపరంగా మనం 126వ స్థానంలో ఉన్నామని కూనంనేని సాంబశివరావు వివరించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తోందని ఉద్ఘాటించారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్రప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చల కోసం సిద్ధంగా ఉన్నది కానీ నక్సలైట్లతో చర్చలకి ఎందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# సిఎంను కలిసిన కొత్త మంత్రులు

## అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

**హైదరాబాద్,జూన్13(సమయజ్యోతి):**

మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు.జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

**హైదరాబాద్,జూన్13(సమయజ్యోతి):**

సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్టపి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

# సత్యనారాయణ వ్రత టిక్కెట్ల ధర 200 పెంపు

## యాదగిరిగుట్ట ఇవో ఉత్తర్వులు

**యాదగిరిగుట్ట,జూన్13(సమయజ్యోతి):**

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శనం కోసం నిత్యం వేల మంది భక్తులు తరలి వస్తుంటారు. ఇక, పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, వారాంతాల్లో యాదగిరిగుట్టలో రద్దీ భారీగా ఉంటుంది. అయితే, యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు.ఈ క్రమంలో ఆలయ దేవస్థానం అధికారులు నరసింహస్వామి భక్తులకు షాక్ ఇచ్చారు. వ్రతం టికెట్ ధరను భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. యాదగిరిగుట్ట దేవాలయంలో నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలను పెంచుతూ ఈవో వెంకట్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు యాదాద్రిలో వ్రతం టికెట్ ధర రూ. 800గా ఉండగా.. దాన్ని ఇప్పుడు రూ. 1000కి పెంచారు. సత్యనారాయణ స్వామి వ్రతం విషయానికి వస్తే.. అన్నవరం తర్వాత ఎక్కువగా యాదగిరిగుట్టలోనే వ్రతాలు చేయించుకుంటారు. ఇప్పుడీ టికెట్ రేటు పెంచడంపై భక్తులు ఆగ్రహంచెందారు. ఇప్పటివరకు టికెట్ తీసుకుంటే.. భక్తులకు పూజా సామగ్రిని ఇచ్చేవారు.. ఇక, ఇప్పటి నుంచి ఈ టికెట్ మీద భక్తులకు పూజ సామగ్రితో పాటుగా స్వామివారి శేష వస్త్రాలు అలాగే, సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిమ కూడా అందజేయనున్నారు. పెరిగిన టికెట్ ధరలు వెంటనే అమల్లోకి రానున్నాయి.

# సిఆర్‌డిఏ టెంటర్లకు ఆమోదం

## అధికారులతో సమీక్షలో

## సిఎం నిర్ణయం

**అమరావతి,జూన్13(సమయజ్యోతి):**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో సీఆర్‌డీఏ అథారిటీ- 49వ సమావేశం జరిగింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1,450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1,052 కోట్లతో టెండర్లు పిలవడానికి ఆమోదించింది. సీడ్ యాక్సెస్ రోడ్‌ను నేషనల్ హైవేకు కలిపేందుకు రూ.682 కోట్లతో టెండరు పిలవాలని నిర్ణయించారు. గ్రీన్ అండ్ బ్లూ సిటీ- నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ పర్యటనలో లక్నో లో రివర్ బండ్ ఎలా కట్టారు.. అక్కడ సాలిడ్ వేస్ట్ ప్లాంట్లు- ఎలా ఉన్నాయనేది అధ్యయనం చేశామన్నారు. యూపీ అధికారులు కూడా ఇక్కడకు వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్లపై అధ్యయనం చేయనున్నారని వివరించారు.

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

**హైదరాబాద్,జూన్13(సమయజ్యోతి):**

తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు- తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు- సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# కొమ్మినేనికి సుప్రీంలో ఊరట

## బెయిల్ మంజూరు చేసిన ధర్మాసనం

## మరోమారు ఇలాంటి చర్చలు చేయరాదని హెచ్చరిక

**న్యూఢిల్లీ,జూన్13(సమయజ్యోతి):**

అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కింది కోర్టులో బెయిల్ కోసం కొమ్మినేని దరఖాస్తు చేసుకున్నారు. అయితే అక్కడ ఆయన బెయిల్ పిటీషన్ పెండింగ్‌లో ఉండగానే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేస్తూ.. వెంటనే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే మరోసారి అమరావతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి సుప్రీం ధర్మాసనం సూచించింది. భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కింది కోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరీ చేస్తున్నామని పేర్కొంది. విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం స్పష్టం చేసింది. కొమ్మినేని నిర్వహించిన లైవ్ డిబేట్‌లో అమరావతి దేవతల రాజధాని కాదు... వేశ్యల రాజధాని అని కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారు. కొమ్మినేని ఆయనను వారించకుండా చర్చను కొనసాగించారు. దీనిపై రాజధాని ప్రాంతం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు పెల్లుబుకాయి. మహిళలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తున్నా.. ఆ ఇద్దరు గానీ, సాక్షి యాజమాన్యం గానీ కనీసం క్షమాపణలు చెప్పలేదు. ఈ క్రమంలో రాజధాని ప్రాంత దళిత జేఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. కృష్ణంరాజు, కొమ్మినేని, సాక్షి యాజమాన్యంపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు- పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోమవారం ఉదయం తుళ్లూరు పోలీసులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీకి వెళ్లి కొమ్మినేని నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు.



మంగళవారం ఉదయం మంగళగిరి కోర్టులో కొమ్మినేని హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో మరో జర్నలిస్ట్ కృష్ణంరాజుకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# నగరంలో పలుచోట్ల వర్షం

## చురుకుగా కదులుతున్న రుతుపవనాలు

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచన

హైదరాబాద్,జూన్13(సమయజ్యోతి):

నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాలపై వెళ్తున్న వాహనదారులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు- మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు- వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది.ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంత వరకు ప్రాణ, ఆస్థి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతా ల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించే దానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్య లు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంట ర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ- వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ- నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

# మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం

## సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు

న్యూఢిల్లీ,జూన్13(సమయజ్యోతి):

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి సంబంధించి ఇద్దరు వైద్యులు సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణమే సుమోటోగా విచారణ చేపట్టి, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు అహ్మదాబాద్‌లోని బిజె మెడికల్ కాలేజీ రెసిడెంట్ వైద్యులతో సహా ఒక్కొక్కరికి రూ.50 లక్షల మధ్యంతర పరిహారాన్ని వెంటనే ప్రకటించాలని, వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, విమానయాన నిపుణులు, ఆర్థికవేత్తలు, బీమా సంస్థల నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు- చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. త్రివేణి కోడ్కనీ వర్సెస్ ఎయిర్ ఇండియా లిమిటెడ్ కేసులో సుప్రీంకోర్టు ఏర్పాటు- చేసిన సూత్రాల ప్రకారం.. బాధిత కుటుంబాలకు తుది పరిహారాన్ని ఈ కమిటీ నిర్ణయించాలని స్పష్టం చేశారు. దీనితో పాటు-, బాధిత కుటుంబాలు సుదీర్ఘ న్యాయ ప్రక్రియ ద్వారా వెళ్ళాల్సిన అవసరం లేకుండా.. పరిహారం క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించడానికి ఎయిర్ ఇండియా లిమిటెడ్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరారు. మృతులకు అర్హులైన బంధువులకు పునరావాస సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయాలని పిటిషన్‌లో కోరారు. అలాగే.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

# టాటా గ్రూప్ చరిత్రలో ఇదో చీకటి రోజు

## విమాన ప్రమాద ఘటనపై పారదర్శక విచారణ

## ఉద్యోగులకు పంపిన లేఖలో చంద్రశేఖరన్

అహ్మదాబాద్,జూన్13(సమయజ్యోతి):

టాటా గ్రూప్ చరిత్రలో ఇది అత్యంత అంధకారమైన రోజుల్లో ఒకటని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా క్రాష్ గురించి మరోసారి స్పందించారు. శుక్రవారం ఉద్యోగులకు పంపిన భావోద్వేగమైన లేఖలో, చంద్రశేఖరన్ తన బాధను వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తాము షాక్‌లో ఉన్నామని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దీంతోపాటు- ఈ ఘటనపై తాము పూర్తి పారదర్శకంగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మాటలతో సాంత్వన ఇవ్వలేము. కానీ ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని లేఖలో పేర్కొన్నారు. ఎక్కడ తప్పు జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ తన సందేశంలో చెప్పారు. భారతదేశం, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ నుంచి విచారణా బృందాలు అహ్మదాబాద్‌కు చేరుకున్నాయన్నారు. ఈ క్రమంలో టాటా గ్రూప్ పూర్తి సహకారం వారికి అందిస్తుందని ఆయన వెల్లడించారు. మేము వాస్తవాలను నిర్ధారించిన తర్వాత, ఈ దుర్ఘటన ఎలా జరిగిందో పారదర్శకంగా చెబుతామని ఆయన అన్నారు. ఈ క్రమంలో ఊహాగానాల విషయంలో సహనం వహించాలని కోరారు. ఒక సాధారణ విమానం ఎందుకు ఇంత పెద్ద విపత్తుగా మారిందో తెలుసుకోవడానికి శిక్షణ పొందిన పరిశోధకులే నిర్ణయించగలరని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా, టాటా గ్రూప్‌కు చెందింది. ఈ విమానయానాన్ని 2022 జనవరి 27న అధికారికంగా టాటా గ్రూప్ స్వాధీనం చేసుకుంది. ఇది 69 సంవత్సరాల తర్వాత జరిగింది. ఎయిర్ ఇండియా 1932లో ఎయిర్ ఇండియా టాటాచే స్థాపించబడింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్ళే బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్, జూన్ 12న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఎగురుతున్న వెంటనే మధ్యాహ్నం క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో 242 మందిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో 12 సిబ్బంది ఉన్నారు. టాటా గ్రూప్, ఇప్పటికే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.1 కోటి పరిహారం ప్రకటించింది.

# అహ్మదాబాద్ ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం

## దర్యాప్తులో కీలకం కానున్న డేటా

అహ్మదాబాద్,జూన్13(సమయజ్యోతి):

అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు- తెలిపింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్-కోపైలట్‌ల సంభాషణలన్నీ డీఎఫ్‌డీఆర్‌లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బాక్స్‌గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపింది.

# కొమ్మినేని వ్యవహారంతో ఎల్లో కుట్రలు బట్టబయలు

## మాజీమంత్రి, వైకాపా నేత కారుమూరి నాగేశ్వర రావు

ఏలూరు,జూన్13(సమయజ్యోతి):

అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి కూటమి నేతలు కృషి చేస్తున్నారని మాజీమంత్రి, వైకాపా నేత కారుమూరి నాగేశ్వర రావు అన్నారు. విశ్లేషకుడి వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసిందన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావని ట్వీట్‌లో పేర్కొన్నారు. తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోందని మండిపడ్డారు.

# బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు

## పరిశీలించి సమగ్రనివేదిక ఇవ్వండి

## ఎయిర్ ఇండియాకు డిజిసిఎ ఆదేశాలు

అహ్మదాబాద్,జూన్13(సమయజ్యోతి):

ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని బోయింగ్ 787 విమానాల్లో భద్రతా తనిఖీలు చేపట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది. ఈ మేరకు తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని పేర్కొంది.అహ్మదాబాద్-గాట్విక్ ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన దృష్ట్యా.. బోయింగ్ విమానాల్లో మెరుగైన భద్రతా తనిఖీలు చేయాలి. సంబంధిత ప్రాంతీయ డీజీసీఏ కార్యాలయాల సహకారంతో తక్షణమే వీటిని చేపట్టాలని ఎయిరిండియాను డీజీసీఏ ఆదేశించింది. విమానాలు బయలుదేరే ముందు ఇంధనం పర్యవేక్షణ, క్యాబిన్ ఎయిర్ కంప్రెసర్, ఎలక్ట్రానిక్ ఇంజిన్ నియంత్రణ వ్యవస్థ, హైడ్రాలిక్ వ్యవస్థ, టేకాఫ్ ప్రమాణాల పున:పరిశీలన వంటి తనిఖీలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేసింది. వీటితోపాటు- ÷-లఫైట్ కంట్రోల్ ఇన్‌స్పెక్షన్‌ను ప్రవేశపెడుతున్నామని, ఇంజిన్ సామర్థ్యాలకు సంబంధించిన తనిఖీలను రెండు వారాల్లో పూర్తిచేయాలని ఎయిరిండియాకు సూచించింది. బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో గత పదిహేను రోజుల్లో తరచుగా సంభవించిన సమస్యలను వీలైనంత త్వరగా సమీక్షించుకోవాలని సూచించింది. సమీక్ష తర్వాత నిర్వహణ చర్యలను ముగించాలని తాజా ఆదేశాల్లో పేర్కొంది. సంబంధిత తనిఖీల నివేదికను డీజీసీఏకు అందజేయాలని సూచించింది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. బోయింగ్ కంపెనీకి చెందిన 787 డ్రీమ్‌లైనర్ విమానం క్రాష్ అయ్యింది. ఈ ప్రమాదంలో 241 మంది మృతిచెందగా ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. విమాన ప్రమాదం వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో భారత పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన బోయింగ్ విమానాలను తనిఖీ చేసి రిపోర్ట్ అందజేయాలని ఆదేశించింది. గత 15 రోజుల్లో బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాలలో వచ్చిన పునరావృత సాంకేతిక లోపాలు (స్నాగ్‌లు) సమీక్షించాలని, వాటికి సంబంధించిన అన్ని నిర్వహణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.

# హామీల అమలును ప్రజలకు వివరించండి

## పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,జూన్13(సమయజ్యోతి):


ఏడాది పాలనలో సాధించిన విజయాలపై ప్రజల్లోకి చేరవేయాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబుసూచించారు. ఈనెల 23 నుంచి పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లి.. అమలు చేసిన ప్రతి హామీని వివరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలం కాకూడదు. పార్టీ సంస్థాగత కమిటీ-లు త్వరితగతిన పూర్తి చేయాలి. యోగాంధ్ర ప్రభుత్వం కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం చేయాలి. ఇప్పటి వరకు 2 కోట్ల మంది యోగాంధ్రలో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అతిపెద్ద కార్యక్రమం నిర్వహించబోతున్నాం'అని సీఎం తెలిపారు. ఈ నెల 16న సీఎం విశాఖకు వెళ్లనున్నారు. అక్కడ యోగాంధ్ర నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించ నున్నారు.

# కూటమి కుట్రలను గుర్తు పెట్టుకుంటాం

## అక్రమ కేసులపై పోరాటంలో లీగల్ సెల్ పనితీరు భేష్-వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సులో అంబటి రాంబాబు

గుంటూరు,జూన్13(సమయజ్యోతి):

తమ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయిస్తున్న కేసుల విషయంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తోందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ప్రశంసించారు. శుక్రవారంగుంటూరులో జిల్లా వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సు నిర్వహించారు. ఇందులో అంబటి రాంబాబు, పోతిన మహేష్, మాజీ ఎంపీ మాదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతో పాటు- జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు- ఏడు నియోజకవర్గాల నుంచి న్యాయవాదులు భారీ స్థాయిలో తరలివచ్చారు. దీనిలోభాగంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ' కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది. ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు. పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా న్యాయపోరాటం చేస్తుంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు లీగల్ సెల్ అండగా ఉండి మేమున్నాము అనే భరోసా కల్పిస్తోంది. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుంది వారికి అభినందనలని పేర్కొన్నారు.రాష్ట్రంలో హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమ కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల న్యాయపోరాటం అద్భుతం' అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తోంది. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. సోషల్ మీడియా వారి పైన కూడా ఒక్కొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు పెట్టి రాష్ట్రమంతా తిప్పారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరానికి పాల్పడుతోంది. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వైఎస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కాపాడుకుంటు-ంది. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరినీ పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టిందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేశారు. చాలామంది కార్యకర్తలు ఊర్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. అప్పుడప్పుడు వాళ్లు తిరిగి ఫంక్షన్లకు వచ్చిన వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు. లీగల్



సెల్ .. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటు-ంది.. రక్షిస్తుంది. కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

# సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ సదవకాశం కోసం దరఖాస్తు చేయాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్, మెయిన్స్ ) పరీక్ష 2026 కోసం కోచింగ్ తరగతులు జూలై 25 నుండి ఏప్రిల్ 30 వరకు టీజీ బీసీ స్టడీ సర్కిల్, లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్-500059 లో 150 మంది అభ్యర్థులకు కోచింగ్ కు 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను తేదీ 12-07-2025 న నిర్వహించే ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, మరో 50 మంది అభ్యర్థులను గతంలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక జరుగుతుందని రాజన్న సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సివిల్ సర్వీసెస్ ఫిలిమ్స్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు నేరుగా టీజీ బీసీ స్టడీ సర్కిల్ రోడ్ నెంబర్ 8, లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059లో తేదీ 16-06-2025 నుంచి 08-07-2025 లోగా దరఖాస్తు సమర్పించిన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, బోర్డింగ్, రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000/- ఉపకార వేతనం, రూ.5000/-బుక్ ఫండ్ ఒక్కసారి మాత్రమే అందించబడుతుంది. గ్రంథాలయ సదుపాయం కల్పిస్తారు. వందమంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి16-06-2025 నుంచి 08-072025 వరకు అర్హులైన అభ్యర్థులు %ఒఒఒ్.స్త్రఎఎర్బంఎఎఅతీ-ఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ సదవకాశాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా అభ్యర్థులు వినియోగించుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 040-24071178 నెంబర్ ను సంప్రదించాలి.



# వేములవాడ ఆలయ రోడ్డు భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వేములవాడ పట్టణంలో ఆలయ ప్రధాన రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాల సముదాయంలో రాధాబాయి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ అధికారులు చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడలోని 40 మంది భూ నిర్వాసితులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 13.**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, బడిబాట, శిథిల పాఠశాల భవనాల గుర్తింపు, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టే ముందస్తు చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. గత విద్యాసంవత్సరం అంగన్వాడి విద్య పూర్తి చేసిన పిల్లలందరినీ సమీప ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో విద్యార్థుల ప్రవేశ శాతం పెంపుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాల గుర్తింపు, బడి బాట కార్యక్రమం అమలుపై మండలాల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల వారిగా డ్రాప్ అవుట్ విద్యార్థుల సమాచారం సేకరించి, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులతో చర్చించి, పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 163 పాఠశాలల్లో 302 తరగతుల గదులు శిథిలావస్థకు చేరినట్లు గుర్తించామని, అత్యంత ప్రమాదకరంగా ఉన్న భవనాల




కూల్చివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా శిథిల భవనాల వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు.

జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రారంభ దశ నుంచే ప్రజలకు మొక్కలు పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ప్రాంగణాలలోని ఖాళీ ప్రదేశాలు, చెరువుల గట్లు, ప్రాజెక్టులు, చెరువుల కాలువలు, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాలను సందర్శిస్తూ వ్యాధుల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ రామారావు, జెడ్పీ సీఈఓ గోవింద్, డిపిఓ శ్రీనివాస్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డిఎం అండ్ ఎచ్ఓ రాజేందర్, ఎంపీడీవోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వం పాఠశాల విద్య

**చిట్యాల జూన్ 12 సమయజ్యోతి న్యూస్**

చిట్యాల మండలంలో నైన్ పాక గ్రామంలో పాఠశాలలో డిజిటల్ క్లాసులను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అంతరం జడ్పీ ఎస్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో జడ్పీఎస్సీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్ లు దుస్తులు పంపిణీ చేశారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉంటుందని అన్నారు గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పంపి ఉన్నత విద్య అభ్యసించాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శారీరకంగా ఎదగడానికి ఉదయం రాగి జావా మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు దుస్తులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నది ప్రైవేటు పాఠశాలో చదివి ఆర్థికంగా నష్టపోవద్ద ని అన్నారు అనంతరం పాఠశాలలో 10వ తరగతి లో మండల్ టాపర్గా నిలిచిన పాఠశాల విద్యార్థిని రమ్యను సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రఘుపతి సీఎం ఓ సెక్టర్ ఆఫీసర్ రాజగోపాల్ ఉపాధ్యాయులు సుధాకర్ ప్రణీత పల్లవి ప్రవీణ్ రాజయ్య ప్రకాష్ కోటేశ్వరరావు విష్ణువర్ధన్ రెడ్డి రఘునాథ్ శ్రీను, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు



# పిడుగు పాటుతో పాడి గేదె మృతి

- రైతుకు రూ: 50 వేల నష్టం
- నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్న రైతు

**సమయజ్యోతి మొగుళ్ళ పల్లి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన రైతు డ్యాగ రమేష్ పాడి గేదే పిడుగుపాటుకు గురై మృతి చెందడం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం గురువారం ఉదయం రెండు గంటల సమయంలో మొట్లపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల శివారులోని వెనుకాల పొలం భూమిలో గడ్డిని మేత మేస్తుండగా పిడుగు పడటంతో ఆ పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, రైతుకు సుమారుగా రూ:50 వేల నష్టం జరిగినట్లు రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైతు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నాడు.



# పీసీసీ ఇంచార్జ్ - పిసిసి అధ్యక్షులు తో జూమ్ మీటింగ్ లో పాల్గొన్న - పోత్నక్

**సమయజ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 13**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం అంశాలపై శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర పరిశీలనకులతో జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ జూమ్ మీటింగ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మరియు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో మండల కేంద్రంలో పాదయాత్రలు నిర్వహించి ప్రజల వద్దకు వెళ్లారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులతో సమావేశాలు నిర్వహించి బ్లాక్, మండల,డివిజన్ అధ్యక్షులకు దరఖాస్తులు కూడా సేకరణ కార్యక్రమం పూర్తి చేశామని తెలియజేస్తూ ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రాలలో మండల కేంద్రాలలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను గుర్తించి వాళ్లకు పార్టీ పదవులలో,ప్రభుత్వ పదవులు వారికి సముచిత స్థానాలను కల్పించాలని గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచక పాలనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టి అనేక విధాలుగా ఇబ్బందులను పెట్టినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టకుండా కాంగ్రెస్ పార్టీని కాపాడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులను గుర్తించాలని జూమ్ మీటింగ్ సమావేశంలో పిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,కి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ కు రాష్ట్ర పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ తెలియజేశారు.



# తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

**నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని**

**దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు**

**అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని**

**మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్టణం,జూన్13(సమయజ్యోతి):** చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపిచుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని.. అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపోయారని ఆక్షేపించారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు- వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమిషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు- ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు-కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటు-న్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు-.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా' అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. భూముల సేకరణలో అనేక ఇబ్బందులు పెట్టావ్. రెండుసార్లు జగన్‌ని తీసుకొచ్చి భూములు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశావ్.. వీటన్నింటినీ అధిగమించి గత టీ-డీపీ ప్రభుత్వంలో పోర్టు పనులు ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన మీరు ఆ పనులు ఆపివేశారు. గతంలో బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి కొంత నిధులు తెస్తే ఎన్నికల ముందు పోర్టు పనులు ప్రారంభించారు. నేడు ఆ పనులను 67శాతం మేం పూర్తి చేశాం. 2026 జూన్ తర్వాత పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకువస్తాం. ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను బెదిరించాలని చూస్తే సహించేది లేదు. అధికారులపై అభియోగాలు మోపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మసులా బీచ్ ఫెస్టివల్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం' అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

## మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం

**పటాన్‌చెరు,జూన్13(సమయజ్యోతి):** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ- సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ- సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు.





అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు- చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు- సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్పించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది.

# కొమ్మినేనికి బెయిల్.. చంద్రబాబుకు చెంపపెట్టు

## మహిళల ముసుగుతో సాక్షి కార్యాలయాలపై దాడులు

## -వైకాపా అధినేత జగన్ ఘాటు వ్యాఖ్యలు

**అమరావతి,జూన్13(సమయజ్యోతి):** నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న..ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదాహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు



కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు- కావు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

**అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి**

**వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక**

**విజయవాడ,జూన్13(సమయజ్యోతి):** తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టిందని మంత్రి లోకేశ్ అన్నారు.రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక పక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు.

# కూటమిసర్కార్‌కు చెంపపెట్టు: భూమన

**తిరుపతి,జూన్13(సమయజ్యోతి):** కూటమి ప్రభుత్వం ప్లాన్ ప్రకారం సాక్షి మీడియాపై దాడులు చేయించారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు.. ప్రజాస్వామ్య పునాదులను నిలబెట్టిందని పేర్కొన్నారు. సాక్షి ఆఫీసులపై దాడి చేసిన గూండాలను అరెస్ట్ చేయాలని భూమన కరణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కొమ్మినేని కేసులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

**బురదరాజకీయాలు చేసిన కూటమి పార్టీలు**

**వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు కళ్యాణి**

**అమరావతి,జూన్13(సమయజ్యోతి):** సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టపై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరిచారంటూ లేని దానిని ఆపాదిస్తూ కూటమి పార్టీల నేతలు తాము చేసిన బురద రాజకీయంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో అరాచకం సృష్టించాలనుకుంటే కుదరదనే విధంగా సుప్రీంకోర్ట్ తీర్పు ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టిందని అన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, పత్రికాస్వేచ్ఛను పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ కొమ్మినేని అరెస్టపై ఇచ్చిన ఉత్తర్వులను ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. వారి సొంత రెడ్‌బుక్ రాజ్యాంగాలు చెల్లవు, భారత రాజ్యాంగం ప్రకారమే ఎవరైనా పాలన చేయాలని మరోసారి సుప్రీంకోర్ట్ తన తాజా ఉత్తర్వులతో చెప్పినట్లయ్యింది. ఏపీలో ఏడాది పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు. అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెగబడ్డారు. తన అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, సాక్షి మీడియా కార్యాలయాలపై దాడులతో ఒక అరాచకాన్ని సృష్టించారు. అటు-వంటి భయానక పరిస్థితుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ ఈ రోజు వెలువరించిన తీర్పు చంద్రబాబు అరాచకాలకు గొడ్డలిపెట్టు-. గడిచిన మూడు రోజులుగా మహిళలను అవమానించారనే వక్రీకరణలను ఆపాదిస్తూ వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్, ఆయన సతీమణి భారతమ్మ, సాక్షి మీడియా పైనా, సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుపైనా చేసిన దుష్ప్రచారం, కూటమి ప్రభుత్వ కుట్రలు సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో మొత్తం దేశమంతా తెలిసింది. ఇటు-వంటి దుర్మార్గానికి పాల్పడిన వారంతా వైఎస్ జగన్, వైఎస్ భారతమ్మకు క్షమాపణలు చెప్పాలి. ఈ వివాదాన్ని రెచ్చగొట్టేలా చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఇప్పటి-కై-నా సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో తన బుద్ధి మార్చుకోవాలి. బాధ్యతాయుతమైన మహిళా మంత్రులు పోలీస్ స్టేషన్‌లకు వెళ్ళి ఫిర్యాదులు ఇచ్చి, తప్పుడు కేసులు బనాయించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఇటు-వంటి తప్పుడు విధానాలకు పాల్పడినందుకు వారు తమ పదవులకు రాజీనామా చేయాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**హైదరాబాద్,జూన్13(సమయజ్యోతి):** పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు- లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఎపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.



# ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వెనుదిరిగిన గంభీర్

టీమ్ఇండియా ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్?లో ప్రత్యర్థి ఇంగ్లాండ్?తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్?ల సిరీస్ ఆడనుంది. జూన్ 20న తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్?లో తీవ్రంగా శ్రమిస్తోంది. శుక్రవారం ఇంగ్లాండ్?తో ఇన్?ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడాల్సి ఉంది.ఈ పరిస్థితుల్లో హెడ్ కోచ్ గంభీర్ శుక్రవారం భారత్?కు బయల్దేరాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వచ్చేస్తున్నట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. 'ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా, భారత్ హెడ్ కోచ్ గంభీర్ ఇంగ్లాండ్ టూర్ నుంచి భారత్?కు తిరిగి వచ్చేస్తున్నాడు' అని క్రీడా వర్గాలు మీడియాకు వెల్లడించాయి. కాగా, టీమ్ఇండియా ఆటగాళ్లతోపాటు గంభీర్ ఇటీవల ఇంగ్లాండ్?కు బయల్దేరాడు. షెడ్యూల్ ప్రకారం అతడు సిరీస్ ముగిసే దాకా అక్కడే ఉండాలి. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల ఇంతలోనే గంభీర్ తిరుగు ప్రయాణం అయ్యాడు.అయితే రోహిత్, విరాట్ రిటైర్మెంట్ అవ్వడం వల్ల సీనియర్లు లేకుండానే యువ కెప్టెన్ గిల్ సారథ్యంలో భారత్ ఈ సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ కూడా తిరిగి వస్తుండడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది.భారత టెస్టు జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్



# టీ20 ఇన్నింగ్స్‌లో కొత్త ప్రపంచ రికార్డు

## సూర్యవంశీ, గేల్ రికార్డ్‌లను బ్రేక్ చేసిన పై అలెన్

మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. టోర్నమెంట్‌లోని మొదటి మ్యాచ్‌లోనే న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ ఫిన్ అలెన్ సంచలనం సృష్టించాడు. శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ తరపున వాషింగ్టన్ ఫ్రీడమ్ పై అలెన్ కేవలం 51 బంతుల్లో 151 పరుగులు చేసి, టీ20 క్రికెట్ చరిత్రలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ అసాధారణ ఇన్నింగ్స్‌తో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ 123 పరుగుల భారీ తేడాతో వాషింగ్టన్ ఫ్రీడమ్ ను చిత్తు చేసింది.ఫిన్ అలెన్ ఇన్నింగ్స్‌లో అత్యంత ఆకర్షణీయమైన అంశం అతను బాదిన సిక్సర్ల సంఖ్య. అలెన్ 19 సిక్సర్లు కొట్టి, టీ20 ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రిస్ గేల్ (18 సిక్సర్లు) రికార్డును అధిగమించాడు. 2017లో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో రంగపూర్ రైడర్స్ తరఫున క్రిస్ గేల్ ఈ రికార్డును నెలకొల్పగా, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ కూడా 2024లో 18 సిక్సర్లతో ఈ రికార్డును సమం చేశాడు. ఇప్పుడు ఫిన్ అలెన్ 19 సిక్సర్లతో వారిద్దరినీ అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అలెన్ తన 150 పరుగులను కేవలం 49 బంతుల్లోనే సాధించి, టీ20 క్రికెట్ లో అత్యంత వేగంగా 150 పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు డెవాల్డ్ బ్రేవస్ (52 బంతులు) పేరిట ఉండేది.ఫిన్ అలెన్ 151 పరుగుల ఇన్నింగ్స్ అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నమోదైంది. గతంలో నికోలస్ పూరన్ 2023 ఫైనల్ లో చేసిన 137 పరుగులే అత్యధికం. కేవలం 34 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, అత్యంత వేగవంతమైన సెంచరీని నమోదు చేశాడు. ఇది టీ20 ఫ్రాంచైజీ లీగ్ లలో క్రిస్ గేల్ (30 బంతులు, ఐపీఎల్ 2013) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ. శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్ పుణ్యమా అని 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. ఇది చరిత్రలో అత్యధిక టీమ్ స్కోరుగా నిలిచింది. అమెరికా గడ్డపై టీ20 మ్యాచ్ లో 200 పరుగుల మార్కును దాటిన తొలి జట్టుగా యునికార్న్స్ నిలిచింది. 123 పరుగుల తేడాతో గెలిచిన శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్, %మీాజ% చరిత్రలో అత్యధిక పరుగుల తేడాతో విజయం సాధించిన జట్టుగా రికార్డు సృష్టించింది. వాషింగ్టన్ ఫ్రీడమ్ కు కెప్టెన్ గా వ్యవహరించిన గ్లెన్ మాక్స్ వెల్, అలెన్ బ్యాటింగ్‌ను అభినందించాడు. పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా ఉందని, బౌండరీలు చిన్నవిగా ఉన్నాయని, కానీ అలెన్ ఆధిపత్యం తమ ప్రణాళికలను దెబ్బతీసిందని పేర్కొన్నాడు. ఫిన్ అలెన్ ఈ రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ తో మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ కు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. రాబోయే మ్యాచ్ లలో మరిన్ని అద్భుత ప్రదర్శనలను ఆశించవచ్చు.





# ఓటమికి ఒకర్ని నిందించను: శ్రేయస్ అయ్యర్




ముంబై టీ20 ప్రీమియర్ లీగ్ ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ సారథ్యం వహించిన సోబో ముంబై ఫాల్కన్స్ ఓటమిపాలైంది. 9 రోజుల వ్యవధిలోనే కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రెండు ఫైనల్ మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూశాడు. ఈ నెల 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ నడిపించిన పంజాబ్ కింగ్స్ ఓటమిపాలైన విషయం తెలిసిందే.ఇక గురువారం జరిగిన ముంబై ప్రీమియర్ టీ20 లీగ్ ఫైనల్లో ముంబై సౌత్ సెంట్రల్ మరాఠ రాయల్స్ చేతిలో శ్రేయస్ నడిపించిన ముంబై ఫాల్కన్స్ జట్టు ఓటమిపాలైంది. ఈ రెండు ఫైనల్లోనూ శ్రేయస్ అయ్యర్ బ్యాటర్‌గా విఫలమయ్యాడు. టీ20 ఫార్మాట్‌లో అద్భుతమైన కెప్టెన్‌గా ప్రశంసలు అందుకుంటున్న అయ్యర్.. కీలక మ్యాచ్‌ల్లో బ్యాట్‌తో రాణించలేక విమర్శల పాలవుతున్నాడు.తాజా ఫైనల్లో శ్రేయస్ అయ్యర్(17 బంతుల్లో 12) వైఫల్యంతో ముంబై ఫాల్కన్స్ జట్టు 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఫాల్కన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 157 పరుగులే చేసింది. అనంతరం ముంబై సౌత్ సెంట్రల్ మరాఠ రాయల్స్ 19.2 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులు చేసి గెలుపొందింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. అయితే ఈ ఓటమికి జట్టులో ఏ ఒక్కర్ని నిందించలేనని స్పష్టం చేశాడు. 'ఈ ఓటమికి ఒకర్ని నిందిస్తూ.. ఓ ప్రత్యేకమైన సంఘటన కారణమని నేను చెప్పాలనుకోవడం లేదు. ఓవరాల్‌గా మా జట్టు ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. ఫైనల్‌కు చేరే క్రమంలో మేం ఒక్క మ్యాచ్ కూడా ఓడలేదు. ఫైనల్లోనే ఓటమిపాలయ్యాం. ఈ టోర్నీ మేం ఓడించి ఒకే ఒక్క మ్యాచ్. కాబట్టి ఈ ఓటమికి నేను ఎవర్నీ నిందించలేను.అలా చేస్తే ఓ ఆటగాడికి వెన్ను పోటు పోడిచినట్లు అవుతుంది. అలా చేయడం నాకు ఇష్టం ఉండదు. ఫైనల్లో ఓడిన తర్వాత నిరాశకు గురవ్వడం సర్వసాధారణం. ఈ ఓటమి మా ఆటగాళ్లకు బాధ కలిగించి ఉంటుంది. కానీ వచ్చే ఏడాదికి ఈ ఓటమి అదనపు ప్రేరణగా.. ఆత్మవిశ్వాసంగా మారుతుంది. మా కుర్రాళ్లు వారి ప్రదర్శన పట్ల గర్వపడాలి. వరుసగా రెండు ఫైనల్లో ఓడిపోవడం బాధగానే ఉంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

# 'హ్యాండిల్డ్ ది బాల్' వివాదం!

ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న ఫైనల్లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. 'హ్యాండిల్డ్ ది బాల్' వివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. సౌతాఫ్రికా బ్యాటర్ డేవిడ్ బెడింగ్‌హామ్ తన ప్యాడ్‌లో ఇరుక్కున్న బంతిని చేత్తో కిందపడేయడం వివాదాస్పదమైంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఔటంటే.. మరికొందరు నాటౌట్ అని కామెంట్ చేస్తున్నారు.గురువారమైన రెండో రోజు ఆటలో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా బ్యూ వెబ్‌స్టర్ వేసిన 49వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని వెబ్‌స్టర్ ఆఫ్ స్టంప్ లైన్‌లో వేయగా.. బెడింగ్‌హామ్ డిఫెన్స్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకున్న బంతి బెడింగ్‌హామ్ ప్యాడ్‌లో ఇరుక్కుంది. ఆ బంతి కిందికి వచ్చే అవకాశం ఉండటంతో ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ క్యాచ్ కోసం ప్రయత్నించాడు. కానీ బెడింగ్‌హామ్ బంతిని చేత్తో తీసి కిందపడేసాడు. దాంతో ఆసీస్ ఆటగాళ్లు 'హ్యాండిల్డ్ ది బాల్' గురించి అప్పీల్ చేశారు. అయితే అంపైర్లు నాటౌట్‌గా ఇచ్చారు. అప్పటికే బంతి డెడ్ బాల్ అయిందని స్పష్టం చేశారు.క్రికెట్ నియమాల ప్రకారం బంతి బ్యాటర్ ప్యాడ్లలో లేదా దుస్తుల్లో ఇరుక్కుంటే డెడ్ బాల్‌గా పరిగణిస్తారు. బ్యాటర్ పట్టుకున్నా నాటౌట్‌గానే ఇస్తారు. అయితే రిప్లేలో బంతి కిందపడేసే క్రమంలో బెడింగ్‌హామ్ బంతిని పట్టుకోవడం వివాదమైంది. బంతి డెడ్ అయినప్పుడు కాకుండా కదులుతూ ఉన్న సమయంలో పట్టుకున్నాడని, ఔటేనని కొంతమంది వాదిస్తున్నారు. బ్యాటర్ ఉద్దేశపూర్వకంగా చేతితో బంతిని అడ్డుకుంటే హ్యాండిల్డ్ ది బాల్ రూల్ కింద ఔటిస్తారు. బ్యాటర్ బంతి వికెట్ల వైపు వెళ్లకుండా అడ్డుకోవడం లేదా ఫీల్డర్ క్యాచ్ పట్టకుండా చేస్తే ఈ రూల్ కింద ఔట్ ఇస్తారు. బ్యాటర్ తన శరీరాన్ని గాయం నుంచి రక్షించుకోవడానికి బంతిని చేతితో తాకితే మాత్రం ఔటివ్వకుండా మినహాయింపు ఇస్తారు. గతంలో 'హ్యాండిల్డ్ ది బాల్' అనేది క్రికెట్ నిబంధనల్లో ఒక ప్రత్యేకమైన ఔట్(లా 33) పద్ధతిగా ఉండేది. 2017లో %వీజజ% (మేరిల్‌బోన్ క్రికెట్ క్లబ్) ఈ రూల్‌ను సవరించింది. ఈ రూల్‌ను అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్(లా 37) అనే నియమంలో విలీనం చేసింది. ఈ రూల్ ప్రకారం బంగ్లాదేశ్ ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ ఒక మ్యాచ్‌లో ఔటయ్యాడు. బౌలర్ వేసిన బంతిని డిఫెండ్ చేసిన తర్వాత, అది వికెట్ల వైపు వెళ్లకుండా అతను చేతితో అడ్డుకున్నాడు.




# సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్

## ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్

క్రికెట్ అభిమానుల ఉత్కంఠను తారాస్థాయికి చేర్చిన ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (%ఔజ%) ఫైనల్ 2025లో, దక్షిణాఫ్రికాకు ఆస్ట్రేలియా 282 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. లార్డ్స్‌లోని బౌలర్‌లకు స్వర్గధామమైన పిచ్‌పై ఈ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఒక సవాలుగా మారనుంది. ఆస్ట్రేలియా తమ రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్ కావడంతో, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం 74 పరుగులతో కలిపి మొత్తం 281 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించుకుంది.మ్యాచ్ మొదటి రెండు రోజులు బౌలర్లదే ఆధిపత్యం. ఇరు జట్ల బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో 138 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో కూడా టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిచెల్ స్టార్క్ (58), జోష్ హేజిల్ వుడ్ (17) చివరి వికెట్ కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పి ఆస్ట్రేలియాను గౌరవప్రదమైన స్థితికి చేర్చారు.లార్డ్స్ లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం టెస్ట్ చరిత్రలో కేవలం మూడు సార్లు మాత్రమే సాధ్యమైంది. 1984లో వెస్టిండీస్ 344 పరుగులను, 2004లో ఇంగ్లాండ్ 282 పరుగులను, 2022లో ఇంగ్లాండ్ 277 పరుగులను విజయవంతంగా ఛేదించాయి. ఈ గణాంకాలు దక్షిణాఫ్రికా ముందున్న సవాలును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అయితే, ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపం మారే అవకాశం ఉంది. పిచ్ ఇంకా బౌలర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ, నాలుగవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి కొంత తేలికపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఈ కఠినమైన లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టిస్తారా, లేదా ఆస్ట్రేలియా తమ బౌలింగ్ పదునుతో డబ్ల్యూటీసీ టైటిల్‌ను నిలబెట్టుకుంటుందా అనేది చూడాలి. తొలి రోజు తరహాలోనే రెండో రోజు కూడా బౌలర్ల హవానే నడిచింది. మొత్తం 14 వికెట్లు నేలకూలాయి. అంతకుముందు 43/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. డేవిడ్ బెడింగ్‌హామ్(111 బంతుల్లో 6 ఫోర్లతో 45), టెంబా బవుమా(84 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 36) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఆసీస్ కెప్టెన్

# జూలై18న లాక్ చేసిన హరిహరవీరమల్లు ?

ఎన్నో వాయిదాల తర్వాత హరిహర వీరమల్లు సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అందరూ భావించిన తరుణంలో, సిజీ వర్క్స్ పూర్తి కాకపోవడంతో సినిమాను నిరవధికంగా వాయిదా వేశారు. నిజానికి, ఈ సినిమా 12న రిలీజ్ కావాల్సి ఉంది. విజువల ఎఫెక్ట్స్ కోసం రిలీజ్ చేయడం లేదని అనౌన్స్ చేశారు. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను వచ్చే నెల 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను డైరెక్టర్ క్రిష్ మొదలుపెట్టారు, కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఆయన తప్పుకోవడంతో, నిర్మాత ఏ.ఎమ్. రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించి సినిమాను పూర్తి చేశాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతోంది. మొదటి భాగం ఇప్పుడు రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే నెల రిలీజ్ అయితే, ఈ నెల మొత్తం బాక్స్ ఆఫీస్ కాస్త డల్‌గానే ఉండే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరున్న పండుగ సాయన్న బయోపిక్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు- గతంలో ప్రచారం జరిగింది. మొగల్ కాలంలో వారిని ఎదిరించి, దోచి, పేదలకు పంచిపెట్టాడని ప్రచారం ఉంది. ఈ పాత్రలో పవన్ కళ్యాణ్ ఒదిగిపోయాడని అంటు- న్నారు. మొత్తానికి, ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించే వరకు నమ్మలేం. అధికారికంగా ప్రకటించినా, సినిమా రిలీజ్ అయ్యే వరకు వస్తుందా లేదా అనేది చెప్పలేని పరిస్థితి.





# రాజాసాబ్ టీజర్ విజువల్స్ లీక్

## షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' జూన్ 16న ఈ సినిమా టీజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీక్ అయ్యాయి. దీనిపై టీమ్ స్పందించింది. లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని దానికి అందరూ సహకరించాలని కోరింది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది. దీని టీజర్ జూన్ 16న రిలీజ్ చేయనున్నట్లు టీ-మ్ ఇప్పటికే ప్రకటించింది. ఈ టీజర్ రిలీజ్ కోసం ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. దీనికోసం జాతీయ మీడియాకు కూడా ఆహ్వానాలు అందినట్లు- సమాచారం. ఈ ఈవెంట్‌లో 'రాజాసాబ్' కోసం వేసిన భారీ సెట్‌ను కూడా చూపించనున్నట్లు- తెలుస్తోంది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# జూన్ 22న జననాయగన్ గ్లింప్స్ విడుదల




తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. మరో 8 రోజుల్లో విజయ్ పుట్టినరోజు రాబోతుంది. ఈ సందర్భంగా అభిమానుల కోసం మేకర్స్ భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు- తెలుస్తుంది. జూన్ 22న జననాయగన్ ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేస్తున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మిస్తుంది. పూజ హెగ్దేతో పాటు- ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికలుగా న టిస్తున్నారు. ఈ సినిమాను జనవరి 09 2026న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబో తున్నట్లు- చిత్రబృందం ఇప్పటికే వెల్లడించింది.

# అమితాబ్ వర్క్ హాలిక్

## 2గంటల్లోనే యాడ్ ఫిలిం పూర్తి చేశా

అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోనూ చలాకీగా చురుకుగా ఉంటారు. పని ఉంటే ఠక్కున పూర్తి చేస్తారు. సినిమా షూటింగ్‌లు కూడా ఇలాగే పూర్తి చేస్తారు. తన డైలీ లైఫ్ ÷-టసైల్‌ను తెలియజేస్తూ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ తరచూ బ్లాగ్‌లో పోస్టులు పెడుతుంటారు. తాజాగా ఆయన తన వర్క్ లైఫ్ గురించి పోస్ట్ పెట్టారు. సుమారు 2 గంటల్లోనే తాను చాలా వర్క్ చేశానని చెప్పారు. వర్క్‌లో తన స్పీడ్ చూసి ఒక దర్శకుడు చమత్కారం చేశాడని అన్నారు. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం కరెక్ట్ కాదని దర్శకుడు తనతో చెప్పారని ఆయన పేర్కొన్నారు. పని చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది. కేవలం రెండు గంటల్లో ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల కోసం వర్క్ చేశా. అవన్నీ కూడా ఒక వాణిజ్య ప్రకటన కోసమే అయినప్పటికీ ఇంత త్వరగా వాటిని పూర్తి చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. వర్క్‌లో నా స్పీడ్ చూసి దర్శకుడు, సిబ్బంది షాకయ్యారు. పని చేసే విధానాన్ని నేను పాడుచేస్తున్నానంటూ ఆయన చమత్కారం చేశారు. కానీ, నాకు మాత్రం ఇలా వర్క్ చేయడం చాలా సంతోషంగా అనిపించింది. సినిమా పైనే ఆధారపడే ఎంతోమంది కార్మికులను దృష్టిలో ఉంచుకుని వారి కోసమే నేను వరుస వర్క్ చేస్తున్నా అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. తాను కెరీర్ ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకూ సినీ ప్రపంచంలో తాను ఎన్నో మార్పులు చూశానని ఆయన రాసుకొచ్చారు. ఈ వయసులోనూ ఆయన వరుసగా ప్రాజెక్టులు చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కూలీలో ఉంది నేనేనా అన్న అనుమానం నటుడు నాగార్జున వెల్లడి

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే 'కుబేర' విడుదలకు సిద్ధం కాగా.. మరోవైపు ఆయన నటించిన 'కూలీ' చిత్రం కూడా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు నాగార్జున. ఒక ఇంటర్వ్యూలో నాగార్జున మాట్లాడుతూ.. దర్శకుడు శేఖర్ కమ్ముల అంటే తనకెంతో అభిమానమని తెలిపారు. తనతో 15 ఏళ్లుగా సినిమా చేయాలని చూస్తున్నాను. 'కుబేర'తో ఆ కల నెరవేరింది. శేఖర్ చిత్రాలు మిగతా సినిమాలకంటే చాలా భిన్నంగా ఉంటాయి. అయితే 'కుబేర' కథతో నా దగ్గరికి వచ్చినప్పుడు నేను షాక్ అయ్యాను. శేఖర్... నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటు న్నావా?' అని అడిగాను. అప్పుడు శేఖర్ అవును అని తెలిపాడు. 'కుబేర' కోసం శేఖర్ ఎంతో రీసెర్చ్ చేశాడు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదో ఒక స్కామ్‌నో లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు. సమాజంలో చూస్తున్న విషయాలనే ఇందులో చెప్పారు. పేద, ధనిక, మధ్యతరగతి కుటుంబాల్లో ఏం జరుగుతుందనే దాన్ని ఇందులో చూపించారు. తాను అనుకున్న కథను చాలా అందంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చాడని నాగార్జున చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో నా పాత్ర కీలకంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నన్ను నేను చూసుకుని షాక్ అయ్యాను. దర్శకుడు లోకేష్ కనగరాజ్ నన్ను కొత్తగా చూపించబోతున్నాడు. ఇది పూర్తిగా మాస్ ఎంటర్-టైనర్‌గా రాబోతోంది అంటూ నాగార్జున వివరించారు.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685